

ప్రకృతిని పూజించే పండుగది..



హుజూరాబాద్ రూరల్: బతుకమ్మ పండుగ అంటేనే ప్రకృతిని పూజించే పండుగది. ఈ పండుగ కేవలం హంగు, ఆర్భాటాల కోసం జరుపుకునే పండుగ కాదు ఇది. పూలను అత్యంత భక్తిశ్రద్ధలతో పేర్చుతూ తల్లిని స్మరించుకుంటూ జరుపుకునే పండుగ. ఈ పండుగ వైభవం నేటి యువతులకు తెలియాల్సి ఉంది.

– పప్పు లక్ష్మి, గృహిణి, హుజూరాబాద్

సినిమా పాటలతో వద్దు



హుజూరాబాద్ రూరల్: బతుకమ్మ పండుగ వేళ సినిమా పాటలతో ఆడటం సరి కాదు. మనం జరుపుకునే పండుగను పిల్లలు గమనిస్తున్నారు. వారికి సంప్రదాయాలను తెలియజేయాల్సిన బాధ్యత మనపై ఉంది. అందుకోసమే బతుకమ్మ పండుగను గౌరవంగా జరుపుకుంటే బాగుంటుంది. – కాసబోయిని భవాని, గృహిణి, కాట్రపల్లి

ఎంతో సంతోషం



హుజూరాబాద్ రూరల్: బతుకమ్మ పండుగ వస్తుందంటేనే ఎంతో సంతోషంగా ఉంటుంది. తొమ్మిది రోజులపాటు జరుపుకునే ఈ పండుగను ఎంతో ఆనందంగా జరుపుకుంటాం. బతుకమ్మలను రంగురంగుల పూలతో పేర్చి పాటలు పాడుతూ పండుగను జరుపుకోవడం ఆనందంగా ఉంది.

– వి.శ్రీహిత, విద్యార్థిని, హుజూరాబాద్



హుజూరాబాద్‌రూరల్: గాయత్రి దేవి రూపంలో దర్శనమిస్తున్న అమ్మవారు



జమ్మికుంట: పూజలు చేస్తున్న భక్తులు



రామడుగు: వెలిచాల శ్రీలక్ష్మీనృసింహస్వామి దేవాలయంలో పూజలు

జై భవాని.. జైజై భవాని..

హుజూరాబాద్‌రూరల్/జమ్మికుంట/రామడుగు: దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం అమ్మవారిని గాయత్రి దేవిగా అలంకరించారు. వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.



రామడుగు: వెలిచాలలో పూజలు చేస్తున్న భక్తులు



రామడుగు: వెలిచాల గ్రామ తెలంగాణ తల్లి ప్రధాన చౌరస్తాలో శుక్రవారం అధికారులు ప్రమాదకరంగా మారిన గుంతను పూడ్చివేయించారు. సాక్షిలో గురువారం వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు.

సాక్షి స్పందన

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9848408781, 8790144227, 9553955664

క్లుప్తంగా

ఎయిడ్స్‌పై కళాజాత ప్రదర్శన



ఎయిడ్స్‌పై అవగాహన కల్పిస్తున్న కళాజాత బృందం

జమ్మికుంట: పట్టణంలోని గాంధీచౌక్ వద్ద హెచ్‌ఐవీ ఎయిడ్స్‌పై నటరాజ్ కళాబృందం కళాజాత ప్రదర్శనతో శుక్రవారం అవగాహన కల్పించారు. హెచ్‌ఐవీ సోకడం వల్ల జరిగే నష్టాలను పాటల రూపంలో వివరించారు. నాగరాజునాయక్, శంకర్, నవ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత



చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి

తిమ్మాపూర్: మహాత్మానగర్ పంచాయతీ పరిధి ఎల్‌ఎండీ కాలనీలోని మానకొండూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని, వారి ఆరోగ్యం కోసం రూ.కోట్లు ఖర్చు చేస్తుందన్నారు. మండల అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, మాజీ ఎంపీటీసీలు బండారి రమేశ్, చింతల లక్ష్మారెడ్డి, బుధారపు శ్రీనివాస్, పోలు రమేశ్, రాము, సంపత్, మండల నాయకులు పాల్గొన్నారు.

రికార్డుల పరిశీలన



రికార్డులు పరిశీలిస్తున్న అధికారులు

శంకరపట్నం: ప్రభుత్వ పథకాలను కేంద్ర మానిటరింగ్ టీం పరిశీలించింది. ఏరడపల్లి, చింతగుట్ట గ్రామాల్లో శుక్రవారం ఉపాధిహామీ పథకంలో చేసిన చెరవు పూడికతీత, పంట కాలువలు, నర్సరీలను మానిటరింగ్ టీం సభ్యులు రాజేశ్, అఖిల్‌మోన్ పరిశీలించారు. లబ్ధిదారులతో సమావేశం నిర్వహించి వివరాలు తెలుసుకున్నారు. కేంద్రం నిధులతో చేసిన పనులకు సంబంధించి రికార్డులను పరిశీలించారు. డీఆర్‌డీవో శ్రీధర్, డిప్యూటీ సీఈవో పవన్, ఏపీడీ కృష్ణ, ఎంపీడీవో ప్రభాకర్, ఏపీవో శారద, ఎస్‌బీఎం రమేశ్, ఫీల్డ్ అసిస్టెంట్లు, కార్యదర్శులున్నారు.

ఏర్పాట్లలో నిర్లక్ష్యం వద్దు



చీమలకుంటపల్లెలో మంచినీటి బావిని పరిశీలిస్తున్న తహసీల్దార్ నరేందర్

గన్నేరువరం: బతుకమ్మ పండుగ పురస్కరించుకొని చెరువులు, కుంటల వద్ద మహిళలు బతుకమ్మ ఆడుకోవడానికి ఏర్పాట్లలో నిర్లక్ష్యం చేయకుండా పూర్తి చేయాలని తహసీల్దార్ ఇప్ప నరేందర్ సూచించారు. చీమలకుంటపల్లె గ్రామంలోని నారప్పకుంట వద్ద ఏర్పాట్లు, మంచినీటి బావిని శుక్రవారం పరిశీలించారు. డ్రైనేజీ పరిశీలించారు. పరిసరాల పరిశుభ్రతను పాటించాలన్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి కవిత, సిబ్బంది రాజారాం, మొండయ్య, చంద్రయ్య, తిరుపతి పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన



ఫింగర్ ప్రింట్ డివైజ్ తనిఖీ చేస్తున్న ఎస్‌ఐ ఆరోగ్యం

జమ్మికుంట: చోరీలు, దోపిడీలు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన సంఘటన స్థలంలో సేకరించిన ఫింగర్ ప్రింట్‌ల డివైజ్ నేరస్తుల గుర్తింపు, నేరాల నియంత్రణ చేసేందుకు ఉపయోగంగా ఉంటుందని టౌన్ ఎస్‌ఐ ఆరోగ్యం అన్నారు. శుక్రవారం రాత్రి పట్టణంలోని రైల్వే స్టేషన్ ఎదుట రాకపోకలు సాగిస్తున్న ప్రయాణికులు, పట్టణవాసులకు ఫింగర్ ప్రింట్ డివైజ్ తనిఖీ, డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. నేరాల నియంత్రణలో భాగంగా ఫింగర్ ప్రింట్ డివైజ్ తనిఖీ గుర్తింపు కీలకంగా మారుతుందన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఒకరు, 22 మంది ఫింగర్ ప్రింట్ డివైజ్‌లను సేకరించినట్లు తెలిపారు. సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు.

గుండెపోటుతో కాంగ్రెస్ నేత మృతి

మానకొండూర్: మానకొండూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా కార్యదర్శి జడల రమేశ్ శుక్రవారం గుండెపోటుతో మృతిచెందగా.. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ శుక్రవారం మృతదేహాన్ని సందర్శించి నివాళి అర్పించారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

జమ్మికుంట: మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి బ్రిడ్జి వద్ద ఇసుక ట్రాక్టర్ పట్టుకొని విలాసాగర్ గ్రామానికి చెందిన గరిగంటి లింగమూర్తిపై కేసు నమోదు చేసినట్లు శుక్రవారం టౌన్ సీఐ వరగంటి రవి తెలిపారు.

గడువు లోగా పనులు పూర్తి చేయాలి



కాలువ పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సత్యం

చొప్పదండి: మోతె కాలువల పనులు గడువు లోగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అధికారులకు సూచించారు. గుమ్లాపూర్‌లో ప్రారంభించిన మోతె కాలువల పనులను ఆయన కాంగ్రెస్ నాయకులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు.
రుక్మాపూర్ నుంచి ఆర్నకొండ వరకు గల ప్రధాన రహదారిని ఎమ్మెల్యే పరిశీలించారు. కరీంనగర్, రాయపట్నం రాష్ట్ర రహదారిపై గుంతలు పడి వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో రోడ్డు దుస్థితిని పరిశీలించారు. చొప్పదండి పట్టణంలో చేపట్టిన మరమ్మతులను పర్యవేక్షించారు. కలెక్టర్ పమేలాతో ఫోన్‌లో మాట్లాడారు. రోడ్డు దుస్థితిని వివరించారు. రెండు, మూడు రోజుల్లో మరమ్మతు పనులను ప్రారంభిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చినట్లు తెలిసింది. ఏఎంసీ చైర్మన్ కొత్తూరి మహేశ్, వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, మాజీ ఎంపీపీ గుర్రం భూమారెడ్డి, డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మండల అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్‌రెడ్డి, పెరుమాండ్ల గంగయ్యగౌడ్, కొట్టె అశోక్, మునిగాల చందు, శ్రీనివాస్‌గౌడ్, మునిగాల సుధాకర్‌గౌడ్, ముద్దసాని రంగయ్య, ముద్దం తిరుపతిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం సభ



చొప్పదండి: బతుకమ్మ ఆడుతున్న అంగన్‌వాడీ టీచర్లు, మహిళలు

చొప్పదండి: ప్రతి నెల అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చి బరువు, ఎత్తు చూసుకోవాలని, మహిళలు, పిల్లల్లో రక్తహీనత రాకుండా చర్యలు తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమాదేవి అన్నారు. మూడో అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం సభ నిర్వహించారు. గర్భిణులు, బాలింతలు పోషకాహారం తీసుకోవాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రంలో బతుకమ్మ ఆడారు. విజయ, రేణుక తదితరులు పాల్గొన్నారు.
గన్నేరువరం: పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని మండల ప్రత్యేకాధికారి రామానుజాచారి అన్నారు. గుండ్లపల్లి, చొక్కారావుపల్లె గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో శుక్రవారం సభ నిర్వహించారు. ఎంపీవో శ్రీనివాస్, సూపర్‌వైజర్ ఇశ్రత్ సుల్తానా, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.
హుజూరాబాద్‌రూరల్: ధర్మరాజుపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులకు సీమంతం వేడుకలు నిర్వహించారు. అంగన్‌వాడీ టీచర్ రాధ, కార్యదర్శి స్వప్న, వీవో ప్రెసిడెంట్ సుమలత, కార్యదర్శి కొమురమ్మ, సీఏ రమ పాల్గొన్నారు.

కోర్టులో ఘనంగా బతుకమ్మ సంబరాలు



కోర్టు ఆవరణలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

హుజూరాబాద్‌రూరల్: పట్టణంలోని కోర్టు ఆవరణలో బతుకమ్మ సంబరాలు శుక్రవారం నిర్వహించారు. కోర్టు మహిళా ఉద్యోగులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి ఆడిపాడారు. అనంతరం వివిధ పోటీల్లో ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గోస్కుల శ్రీనివాస్, బత్తుల తిరుపతి, బండి రమేశ్, ఏజీపి గుర్రం శ్రీనివాస్, ముక్కెర రాజు, నల్ల భూమిరెడ్డి, బండి కళాధర్, లక్ష్మణ మూర్తి, శ్రీధర్ బాబు, ముస్తఫా, సాంబమూర్తి, సదయ్య, నూతల శ్రీనివాస్, కోర్టు సిబ్బంది తదితరులున్నారు.

మైనారిటీ గురుకులం ప్రిన్సిపాల్‌కు డాక్టరేట్

తిమ్మాపూర్: మండల కేంద్రంలోని మైనారిటీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పిడిశెట్టి సంపత్ డాక్టరేట్‌కు ఎంపికయ్యారు. ఉస్మానియా యూనివర్సిటీలో డిజైన్ ఆఫ్ మోడ్ సెలెక్టివ్ కాపులర్ ఫర్ కన్వర్షన్ ఆఫ్ స్పాటియల్ వెక్టార్ మోడ్ అనే అంశంపై పరిశోధన చేశారు. యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. కోహెడ మండలం వెంకటేశ్వరరావుపల్లె గ్రామానికి చెందిన సంపత్ చిన్ననాటి నుంచే చదువులో ప్రతిభ కనబర్చేవారు.

యునెస్కో విద్యాసదస్సుకు హాజరవనున్న అధ్యాపకుడు



హుజూరాబాద్‌రూరల్: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్న కొత్తిరెడ్డి మల్లారెడ్డి ఉబ్బెకిసాన్‌లోని తాష్కెంట్‌లోని అల్ఫ్రాగానస్ విశ్వ విద్యాలయంలో జరిగే యునెస్కో విద్యాసదస్సుకు హాజరు కానున్నట్లు ప్రిన్సిపాల్ ఇందిరాదేవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

డీఎస్సీ టాపర్లకు సన్మానం



సన్మానిస్తున్న రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత్ పరిషత్ సభ్యులు

హుజూరాబాద్‌రూరల్: డీఎస్సీ ఫలితాల్లో ప్రతిభ కనబర్చిన టాపర్లు అక్తర్ పాషా, కొండపర్తి సంతోష్‌కుమార్‌ను శుక్రవారం రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత్ పరిషత్ ఆధ్వర్యంలో సన్మానించారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాగుల భిక్షపతి, విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు వేల్పుల రత్నం, ప్రభుత్వ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎస్సైకి..

రామడుగు: విశ్వబ్రాహ్మణ సంఘం మండల నాయకులు శుక్రవారం రామడుగు పోలీస్ స్టేషన్‌లో నూతనంగా బాధ్యతలు తీసుకున్న ఎస్సై వి.శేఖర్‌ను సన్మానించారు. ఎస్సై మాట్లాడుతూ.. పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. రామోజు మాధవచారి, వీరన్న, కుమారస్వామి, కట్ట రవీందర్, దుర్శెట్టి అశోక్, వడ్లూరి రాజేందర్, భాస్కరాచారి, వెంకన్న, సత్యనారాయణ, రాజు, శంకరాచారి, విజయ్, కృష్ణమాచారి, నాగరాజు పాల్గొన్నారు.

కార్యవర్గం ఎన్నిక



నూతన కార్యవర్గ సభ్యులు

రామడుగు: ఆటో కార్మిక సంక్షేమ సంఘం మండల కార్యవర్గాన్ని శుక్రవారం సభ్యులు ఎన్నుకున్నారు. మండల కేంద్రంలో సమావేశమయ్యారు. అధ్యక్షుడిగా చంద అనిల్, ఉపాధ్యక్షులుగా తాళ్లపల్లి వెంకటేశ్‌గౌడ్, గుర్తురి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా ఎండీ అజీజ్‌పాషా, సహాయ కార్యదర్శిగా బత్తిని బాలకృష్ణగౌడ్, కత్తెరపాక కనకయ్య, ప్రచార కార్యదర్శిగా సంటి బాబు, దైవాల వెంకటేశ్, కోశాధికారిగా ఎండీ సొహెల్, జేఏసీ కమిటీ సభ్యులుగా బుర్ర రాజయ్యగౌడ్, ఇరుకుల్ల మహేశ్, మామిడి శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ఆర్థిక సాయం అందజేత



ఆర్థిక సాయం అందజేస్తున్న దుబాయ్ ఎల్లాల శ్రీనన్న సేవాసమితి సభ్యులు

రామడుగు: వెదిర గ్రామానికి చెందిన సామల రాజు రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో.. వారి కుటుంబానికి దుబాయ్ ఎల్లాల శ్రీనన్న సేవాసమితి సభ్యులు శుక్రవారం రూ.20వేల ఆర్థిక సాయం అందజేశారు. సేవాసమితి మాజీ అధ్యక్షులు ఊట్నూరి రవి, మాజీ సర్పంచ్ నేరుమట్ల బాబుస్వామి, ప్రధాన కార్యదర్శి చిలుముల రమేశ్, కన్నం బుచ్చయ్య ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలి



చొప్పదండి: సంజయ్‌కుమార్‌కు వినతిపత్రం అందిస్తున్న గాంధీనగర్ వాసులు

చొప్పదండి: పట్టణంలోని ఆరో వార్డు గాంధీనగర్‌లో సమస్యలు రాజ్యమేలుతున్నాయని, వాటిని వెంటనే పరిష్కరించాలని కాలనీవాసులు శుక్రవారం కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు వినతిపత్రం అందించారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలు ఉండే గాంధీనగర్‌లో గుంతలు ఏర్పడితే పూడ్చేవారు లేరని ఏకరువు పెట్టారు. సాతర్ల హన్మయ్య, కల్లెపల్లి అరవింద్, కనకయ్య, వడ్లూరి శ్రీనివాస్, లింగంపల్లి ఓదయ్య, పాలూరి ప్రసాద్, కోదాటి రాజయ్య, గోపాల నర్సింగం, కల్లేపల్లి సురేందర్ తదితరులున్నారు.
రామడుగు: గుండి గ్రామ శ్రీరుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి దేవాలయం అభివృద్ధికి నిధులు కేటాయించాలని దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు శుక్రవారం మంత్రి బండి సంజయ్ కుమార్‌ను కరీంనగర్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. మడ్డి అంజయ్య, పొన్నం శ్రీనివాస్‌గౌడ్, మ్యాకల నాగరాజు, మంద రాజశేఖర్, పొన్నం అభిషేక్, కత్తి సాయికిరణ్ పాల్గొన్నారు.

వార్డుల్లో వైద్యశిబిరం



జమ్మికుంట: వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ ఫర్హానుద్దీన్

జమ్మికుంట: మున్సిపల్ పరిధిలో 16, 29 వార్డుల్లో వావిలాల పీహెచ్‌సీ డాక్టర్ ఫర్హానుద్దీన్, డాక్టర్ చందన ఆధ్వర్యంలో శుక్రవారం ప్రభుత్వ వైద్యశిబిరం నిర్వహించారు. 95 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్‌రెడ్డి, సూపర్‌వైజర్లు అరుణ, రత్నకుమార్, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఏఎన్‌ఎంలు వాణిశ్రీ, రాధ, సజీదా పర్వీన్, వార్డు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.
శంకరపట్నం: మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జీపీ సిబ్బందికి కంటి పరీక్షలు నిర్వహించినట్లు వైద్యాధికారి శ్రావణ్ తెలిపారు. డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో చందునాయక్ సందర్శించారు.
ఇల్లందకుంట: స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో భాగంగా కలెక్టర్, డీఎంహెచ్‌వో, డిప్యూటీ డీఎంహెచ్‌వోల ఆదేశాల మేరకు మండల పరిధిలో గల గ్రామ పంచాయతీ కార్మికులకు ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు. కంటి అద్దాలు అందజేశారు. డా.తులసీదాస్, డా.కళ్యాణ్, ఎంపీడీవో పుల్లయ్య, ఎంపీవో రాజేశ్వర్‌రావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.
తిమ్మాపూర్: మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ప్రపంచ వృద్ధుల దినోత్సవం సందర్భంగా నేదునూరులో శుక్రవారం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. పాలియేటివ్ కేర్ యూనిట్ వైద్యుడు చిన్ని కృష్ణ, రీటా, జవేరియా ఇమ్రోజ్ వృద్ధులకు వైద్య పరీక్షలు చేశారు. అవసరమున్న వారికి మందులు అందించారు. వృద్ధాప్యంలో వచ్చే సమస్యలపై అవగాహన కల్పించి తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎం సునంద పద్మ, హెల్త్ సూపర్‌వైజర్ వెంకటేశ్వరి, లక్ష్మీరాజం నేదునూరు ఆశ కార్యకర్తలు, మాజీ సర్పంచ్ వడ్లూరు శంకర్ పాల్గొన్నారు

క్రికెట్ టోర్నీ ప్రారంభం



క్రికెట్ పోటీలు ప్రారంభిస్తున్న కొత్త సతీశ్‌రెడ్డి

గంగాధర: మండల కేంద్రంలోని వీవీఆర్ గ్రౌండ్స్‌లో శుక్రవారం గంగాధర మండల ప్రీమియర్ లీగ్ సీజన్–4 క్రికెట్ టోర్నమెంట్‌ను ఢిల్లీ డిఫెన్స్ అకాడమీ చైర్మన్ కొత్త సతీశ్‌రెడ్డి, బీజేపీ చొప్పదండి నియోజకవర్గ కన్వీనర్ పెరుక శ్రవణ్ ప్రారంభించారు. 12 జట్లు పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఠాగూర్ కింగ్స్ టీమ్ క్రీడాకారులకు టీషర్టులను టేస్టీ టిఫిన్ సెంటర్ నిర్వాహకుడు ప్రేంసాగర్ అందజేశారు. సింగిల్‌విండో చైర్మన్ వేముల భాస్కర్, నాయకులు పెంచాల చందు, కట్ట శ్రీనివాస్, నరేశ్, వివేక్, మధు, రమేశ్, సత్యం, మనోజ్ పాల్గొన్నారు.

ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే

జమ్మికుంట: రాష్ట్ర ప్రభుత్వం ఫ్యామిలీ డిజిటల్ కార్డు అమలు కోసం నిర్వహించే సర్వే శుక్రవారం పాపయ్యపల్లి గ్రామంలో నిర్వహించారు. పాపయ్యపల్లి గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశారు. గ్రామంలో ఈనెల 3న మధ్యాహ్నం నుంచి ప్రారంభం కాగా.. రెండోరోజు శుక్రవారం సర్వే నిర్వహించారు. 165 కుటుంబాలుండగా.. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు నాలుగు బృందాలు ఏర్పాటు చేసుకున్నారు. కుటుంబ యజమానిగా మహిళను తీసుకొని కుటుంబంలోని సభ్యుల వివరాలు సేకరించారు. ప్రతి ఒక్కరి సెల్‌ఫోన్ నంబర్, ఆధార్, వయస్సు, పాస్ ఫొటోలు తీసుకొని, వివరాలను సంబంధిత పత్రాల్లో నమోదు చేసుకున్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



హుజూరాబాద్‌రూరల్: మున్సిపాలిటీ పరిధి బోర్నపల్లిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. 33 సంవత్సరాల తరువాత పూర్వ విద్యార్థులందరూ కలిసి ఒకచోట చేరి చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. గురువులను సన్మానించారు.

ఓటరు నమోదు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు

రామడుగు: మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోడానికి ప్రత్యేకంగా కౌంటర్ ఏర్పాటు చేశామని తహసీల్దార్ వెంకటలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు.